కవర్ స్టోరీ



# యుగే యుగే నర్మద

భారతీయుల దృష్టిలో నది, ప్రవహించే నీరు మాత్రమే కాదు... జీవాన్నిచ్చే శక్తి!
తాపం తీర్చే వనరే కాదు... ప్రాణం నిలిపే తల్లి కూడా! అందుకే నదిని దేవతగా పూజిస్తాం.
ప్రతి భారతీయుడు తన జీవితకాలంలో ఏదో ఒక సమయంలో నదిని దర్శించుకోవాలని తాపత్రయపడతాడు.
అనాదిగా తన తరాలను నిలబెడుతున్న నది పట్ల మనిషిది కృతజ్ఞత మాత్రమే కాదు, ఆరాధనా భావం కూడా!
ఆ నదీ తీరానే పితృ దేవతలను తలుచుకుంటాడు, నదీ జలాలను అర్ఘ్యంగా సూర్యుడికి సమర్పిస్తాడు.
ఆ నీటిలో తడిసి, వాటిని నెత్తిన జల్లుకుని మూడు మునకలు వేసి తరిస్తాడు.
అందుకు కల్పించుకున్న ఓ అపురూప సందర్భమే పుష్కర స్నానం! 'నర్మదా సింధు కావేరీ..' అంటూ నీటిని పవిత్రం చేసే మంత్రం చెప్పకొంటాం. ఆ నర్మదకు ఈ వారం నుంచీ పుష్కరాలు... ఈ సందర్భంగా ఆ విశిష్ట నదీ విశేషాలు...

... కె.ఎల్.సూర్య